క్లుప్తంగా

అయ్యప్ప ఆలయానికి రూ.లక్ష విరాళం


చెక్కు అందిస్తున్న సువర్ణపురి సభ్యులు

సోన్: మండలంలోని సువర్ణపురి అయ్యప్ప సేవా సమితి సన్నిధాన సభ్యులు సోమవారం మండలంలోని కడ్తాల్ అయ్యప్ప ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళంగా అందించారు. ఆలయ వ్యవస్థాపకులు గురుస్వామి నర్సారెడ్డికి రూ.1,01,116ల విలువైన చెక్కు అందించారు. కార్యక్రమంలో పలువురు సువర్ణపురి సేవా సభ్యులు ఉన్నారు.

డ్రెయినేజీ పనులు ప్రారంభం

సోన్: మండలంలోని గాంధీనగర్ గ్రామంలో సోమవారం సీసీ, డ్రెయినేజీ పనులకు ఎంపీటీసీ మార మల్కవ్వ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మమత, గంగారెడ్డి, అశోక్, యువరాజు, నాగరాజ్, సాయిలు, ఉదయ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం


సాయం అందిస్తున్న సేవా సమితి సభ్యులు

భైంసారూరల్: మండలంలోని కామోల్ గ్రామంలో ధృపతిబాయి అనే మహిళ ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలి మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం తూమోల్ల ముత్తన్న సేవా సమితి సభ్యులు గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబానికి రూ.11వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు తూమోల్ల దత్తాత్రి, సోలంకి భీంరావు, కాశీనాథ్, గోపాల్ తదితరులు ఉన్నారు.

గ్రామస్తులు ఐక్యతతో అభివృద్ధి చేసుకోవాలి


పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావ్

కుభీర్: గ్రామస్తులు ఐకమత్యంతో ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ అన్నారు. మండలంలోని చాతా నుంచి హల్దా మీదుగా వీర్‌గాం ఎక్స్‌రోడ్ వరకు రూ.4కోట్ల 19లక్షలతో నిర్మించే రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల వేళ ఇచ్చిన తాగునీరు, రోడ్ల అభివృద్ధి వంటి హామీలను నెరవేరుస్తానని పేర్కొన్నారు. అనంతరం చాతా గ్రామంలో బీజేపీ శ్రేణులు మాజీ ప్రధాని వాజ్‌పేయ్ జయంతి నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో భైంసా మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, బాసర జెడ్పీటీసీ వసంత రమేశ్, బాతా సర్పంచ్ అనిల్, హల్దా సర్పంచ్ సాయన్న, మాజీ ఎంపీటీసీలు మోహన్.బి.శంకర్, పంచాయతీరాజ్ డీఈ నరేశ్, ఏఈ సూర్యతేజ్, కాంట్రాక్టర్ కృష్ణ, నాయకులు వెంకట్రావ్, గులాబ్, సాయినాథ్, కనుకయ్య తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

లోకేశ్వరం: మండలంలోని గడ్‌చాంద గ్రామంలో బీజేపీ నాయకుడు ఒడ్నం దేవేందర్ తల్లి, కాసు సంతోష్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. సోమవారం బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే రామారావు పటేల్ పరామర్శించారు. కార్యక్రమంలో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మన్ రాజేశ్‌బాబు, గంగాధర్, రమేశ్, జయసాగర్‌రావు, జీవన్, శ్రీధర్, చిన్నరావు, గన్ను నర్సారెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

27న తరలిరావాలి

సోన్: జిల్లాలోని సర్పంచ్‌లు ఈనెల 27న ఆదిలాబాద్‌కు తరలిరావాలని సర్పంచ్‌ల సంఘం గౌరవ రాష్ట్ర అధ్యక్షులు సోదాని భూమన్నయాదవ్, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుక్కోవెల వినోద్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్ జెడ్పీ సమావేశంలో పాల్గొనేందుకు వస్తున్న పంచాయతీరాజ్ మంత్రి సీతక్కను కలిసి పెండింగ్ బిల్లుల అంశంతోపాటు సర్పంచ్‌ల పదవికాలం ఏడాది పొడిగించాలని కోరనున్నట్లు పేర్కొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

లోకేశ్వరం: మండలంలోని బాగాపూర్ గ్రామ శివారులో సోమవారం పోలీసులు పేకాట స్థావరంపై దాడిచేసి పేకాడుతున్న ఇద్దరిని పట్టుకోగా మరో ఇద్దరు పారిపోయారు. ఎస్సై సాయికుమార్ తెలిపిన వివరాలివీ. పక్కా సమాచారం మేరకు గ్రామశివారులోని పేకాట స్థావరంపై దాడి చేసి ఇద్దరిని పట్టుకుని వారి నుంచి రూ.8200 నగదు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సందడిగా క్రిస్మస్ వేడుకలు

- చర్చిల్లో ప్రార్థనలు చేసిన క్రైస్తవులు
- క్రీస్తు సందేశం వినిపించిన పాస్టర్లు


నిర్మల్‌లో ప్రార్థన చేస్తున్న యువతి


నిర్మల్‌లో శుభాకాంక్షలు చెప్పుకుంటున్న మహిళలు


జిల్లా కేంద్రంలోని నిస్సీ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


లోకేశ్వరం: రాయపూర్‌కాండ్లీ చర్చిలో ప్రార్థనలు


కడెంలో కేక్ కోస్తున్న యూత్ కాంగ్రెస్ నేతలు


మామడ : కొరిటికల్ చర్చిలో చిన్నారులతో పాస్టర్


ఖానాపూర్‌లోని సీఎస్ఐ చర్చిలో..


లక్ష్మణచాందలో ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు


కుభీర్ చర్చిలో ధర్మసందేశం ఇస్తున్న ఆకాశ్


కుంటాల: కల్లూర్‌లో సందేశమిస్తున్న పాస్టర్ జాన్


భైంసాలో సందేశం ఇస్తున్న పాస్టర్

కడెం: మండల కేంద్రంతోపాటు పెద్దబెల్లాల్, లింగాపూర్, చిన్నక్యాంప్, మద్దిపడగ, దిల్దార్‌నగర్, తదితర గ్రామాల్లో సోమవారం సందడిగా క్రిస్మస్ వేడుకలు జరుపుకొన్నారు. కడెంలోని జాయిస్ మినిస్ట్రీ చర్చిలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి కేక్ కట్ చేసి క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కడెం కల్వరి ఆశీర్వాద ప్రార్థన మందిరంలో పాస్టర్ పాల్ కరుణాకర్ క్రీస్తుసందేశం వినిపించారు. అనంతరం పేద కొలాం గిరిజనులకు దుస్తులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు సత్యంచారి, చాంద్ పాషా, శ్రీనివాస్, ధర్మయ్య తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని రాచాపూర్, నర్సాపూర్, బాబాపూర్, కనకాపూర్, పొట్టపెల్లి, చామన్‌పెల్లి, లక్ష్మణచాంద, చింతల్‌చాంద, మునిపెల్లి గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.

ముథోల్: ముథోల్‌తోపాటు మండలంలోని తరోడా, వితోలి, ఎడ్‌బిడ్, రువ్వి తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

సారంగపూర్: మండలంలోని జామ్, చించోలి(బి), సారంగాపూర్ స్వర్ణ, బీరవెల్లి, తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ పతాని రాధ, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూర్, అందాకూర్ గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు జరుపుకొన్నారు. చర్చిల్లో ఏసు పుట్టుక(పశువుల పాక), క్రిస్మస్ ట్రీలను అలంకరించారు. పాస్టర్ జాన్ ఏసుక్రీస్తు సందేశం వినిపించారు.

లోకేశ్వరం: మండలంలోని రాయపూర్‌కాండ్లీ, పిప్రి గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్ కార్తీక్‌కుమార్, సభ్యులు ఆనందం, ప్రేమానందం, విలాస్, దేవన్న, సతీశ్, నర్సయ్య, రత్నయ్య, నవీన్, గంగన్న తదితరులున్నారు.

ఖానాపూర్: పట్టణంలోని సీఎస్ఐ చర్చి, సుర్జాపూర్ ఏఎంఎమ్ చర్చితోపాటు ఆయా గ్రామాల్లోని పలు చర్చిల్లో క్రైస్తవులు పెద్దఎత్తున హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సామరస్యం, కరుణకు ప్రతీక క్రిస్మస్ పండుగ అని పాస్టర్లు, వక్తలు పేర్కొన్నారు. సీఎస్ఐ చర్చిలో రేవరెండ్ కిరణ్‌కుమార్, ఏఎంఎమ్ చర్చిలో ప్రవీణ్ బ్రదర్ ప్రార్థనలు చేయించారు.

కుభీర్: మండల కేంద్రంలోని చర్చిలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. రెవరెండ్ ఆకాశ్ క్రీస్తు బోధనలను వివరించారు. ప్రసాద్, హోహన్, సంతోష్, రాహుల్, కమల్‌దాస్ ఉన్నారు.

కరుణతో వ్యవహరించాలి..

సోన్: సాటి మనుషులతో సామరస్యంగా ఉండి కరుణతో వ్యవహరించాలని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మాదాపూర్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. చర్చి పాస్టర్ చంటి, మార గంగారెడ్డి, అశోక్, మల్లేశ్, గంగారెడ్డి, శ్రీను, సాయిరెడ్డి, గణేశ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

మామడ: మండలంలోని కొరిటికల్ చర్చిలో నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు ఆకట్టుకున్నాయి.

భైంసాటౌన్: పట్టణంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కాలనీలో పాస్టర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకొన్నారు.

పూలాజీ బాబా బాటలో నడవాలి

నిర్మల్‌టౌన్: సద్గురు పూలాజీ బాబా చూపిన జ్ఞాన బాటలో ప్రతీ ఒక్కరూ నడవాలని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. సోమవారం మహారాష్ట్రలోని పట్నాపూర్‌లో పరమహంస సద్గురు పూలాజీ బాబా సిద్ధేశ్వర్ సంస్థాన్‌లో నిర్వహించిన బాబా మహా సమాధి మహోత్సవ్ కార్యక్రమానికి నిర్మల్ మున్సిపల్ చైర్మన్ దంపతులు హాజరయ్యారు. కేశవ్ దాదాతో కలిసి ధ్వజరోహణలో పాల్గొన్నారు. అనంతరం బాబా చిత్రపటానికి పూలమాల వేశారు.

గంజాయి విక్రయిస్తే చర్యలు

నిర్మల్‌రూరల్: గంజాయి విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నిర్మల్‌రూరల్ సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం గంజాయి విక్రయించిన పాత నేరస్తులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. గంజాయి క్రయవిక్రయాలపై ప్రభుత్వం పటిష్ట నిఘా ఏర్పాటు చేసిందన్నారు. గంజాయితో యువత భవిష్యత్తు నాశనమవుతుందని విక్రయదారుల వివరాలు తెలిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. ఇందులో ఎస్సై చంద్రమోహన్, పోలీసులు ఉన్నారు.

'సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి'

ఖానాపూర్: నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజా సమస్యలు పరిష్కరించడంపై దృష్టి సారించాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్ అన్నారు. సోమవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ మోసపూరిత హామీలు, నియంత పాలనతో విసిగిపోయి కాంగ్రెస్‌కు ప్రజలు అధికారం కట్టబెట్టారని పేర్కొన్నారు. రైతుబంధు, పెన్షన్లు, యాసంగిలో నాణ్యమైన విత్తనాల సరఫరా, రుణమాఫీ వంటివి అమలు చేయాలన్నారు. కమ్యూనిస్టులు, రైతు, ప్రజా సంఘాలు ఏకమై కేసీఆర్ పాలనకు చరమగీతం పాడారని పేర్కొన్నారు.

కొనసాగుతున్న సప్తాహం

తానూరు: మండల కేంద్రంలోని దాంగపల్లిలోని దత్తాత్రేయస్వామి ఆలయంలో కొనసాగుతున్న సప్తాహం సోమవారం మూడో రోజుకు చేరింది. ఉదయం దత్తనామ పారాయణం, రాత్రి కీర్తనలు ఆలపిస్తున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్నారు. దత్తనామ సప్తాహం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్వామియే శరణం అయ్యప్ప..


లోకేశ్వరం: సేవాలాల్ తండాలో స్వామివారికి అభిషేకం చేస్తున్న దీక్షాపరులు

లోకేశ్వరం: మండలంలోని సేవాలాల్‌తండా శివారులోని సదుల దాస్ రైస్‌మిల్‌లో కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప మహాపడి పూజ నిర్వహించారు. భైంసా గురుస్వామి సాయినాథ్, సందీప్, శనిగారపు చిన్నయ్య, గజేందర్ గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప, గణపతి, కుమార స్వామి ప్రతిమలకు పంచామృతాలతో అభిషేకం చేశారు. పూజలో భైంసా, తానూరు, కుంటాల, లోకేశ్వరం, నర్సాపూర్(జి), ముథోల్, నందిపేట్ మండలాలకు చెందిన 500 మంది స్వాములు పాల్గొన్నారు. ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

కుభీర్: మండలంలోని పల్సి గ్రామంలోని కాశీవిశ్వనాథ్ మందిరం వద్ద ఆదివారం రాత్రి అయ్యప్ప మహా పడిపూజ కనుల పండువగా నిర్వహించారు. ఉదయం శోభాయాత్ర, మధ్యాహ్నం భిక్ష రాత్రి మెట్లపూజ, గణపతిపూజ అనంతరం అయ్యప్పకు క్షీరాభిషేకం చేశారు. హైదరాబాద్‌కు చెందిన భరత్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. గురుస్వాములు తోకల రాములు, రాములు, లస్మన్న, లక్ష్మీకాంత్ తదితరులున్నారు.


దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్: మండల కేంద్రంలోని వాసవి రైస్‌మిల్లులో కన్నెస్వామి కట్కం వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం పడిపూజ వైభవంగా నిర్వహించారు. ఆదిలాబాద్‌కు చెందిన సాయికృష్ణ దూబే గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కలశపూజ అనంతరం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, పదునెట్టంబడి మెట్లపూజ, కన్నెస్వాములతో పేటతుల్లి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భిక్ష ఏర్పాటు చేశారు.

వైభవంగా సాయిబాబా పల్లకిసేవ

- నేడు దత్త జయంతి
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ


నిర్మల్‌లో పల్లకిసేవలో భక్తులు


కుంటాల: కల్లూర్‌లో సప్తాహంలో భక్తులు

నిర్మల్‌టౌన్: పట్టణ శివారులోని గండిరామన్న క్షేత్రంలో దత్త జయంతి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈనెల 19న ప్రారంభమైన మహా సాయి పారాయణం సోమవారం ముగిసింది. పట్టణంలో ప్రారంభమైన సాయి పల్లకిసేవ పాతబస్టాండ్, చింతకుంటవాడ, నగరేశ్వర్‌వాడ, టూటౌన్ పోలీస్‌స్టేషన్, బస్టాండ్ మీదుగా తిరిగి సాయిబాబా ఆలయం చేరుకుంది. ఆయా కాలనీల మహిళలు తరలివచ్చి సాయి రథానికి మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈనెల 26న జరిగే దత్త జయంతి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ లక్కడి జగన్మోహన్‌రెడ్డి, సాయి దీక్ష సేవా సమితి సభ్యులు జొన్నల మనోహర్, రాంరెడ్డి, హరి, నందు, సోమేశ్, శంకర్, దశగౌడ్, ప్రకాశ్, శ్రీను, రాంచందర్, గోవర్ధన్, రేఖ, రేణుకదాస్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సప్తాహం

కుంటాల: మండలంలోని కల్లూర్ శ్రీదత్త వెంకటసాయి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి అఖండ సాయి నామ సప్తాహం ముగిసింది. శ్రీశ్రీశ్రీ దత్తమహాపూజను కారేగాంకు చెందిన గంగాధర్ గిరి మహరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా.. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. మంగళవారం దత్త జయంతి సందర్భంగా ఏర్పాట్లు చేసినట్లు శ్రీ దత్తగడ్ ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. భైంసా సీఐ నైలునాయక్, ఎస్సై హన్మాండ్లు ఏర్పాట్లను పరిశీలించారు.

సోన్: మండలంలోని న్యూవెల్మల్ సాయిబాబా ఆలయంలో వీడీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బాబా ఉత్సవ విగ్రహాన్ని పల్లకిసేవలో ఉంచి వీధుల గుండా ఊరేగించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. మంగళవారం దత్త జయంతి సందర్భంగా అభిషేకాలు, ప్రత్యేక పూజాది కార్యక్రమాల అనంతరం మహా అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ రెమ్మాయి సాగర్, కొండ రవి, మల్లయ్య, గురుస్వామి దత్తాద్రి, శివరామకృష్ణ, లింగోజి, శ్రీనివాస్, కుచేశ్వర్ తదితరులున్నారు.

అయోధ్య అక్షింతలతో శోభాయాత్ర


పొన్కల్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

మామడ: మండలంలోని పొన్కల్ గ్రామంలో సోమవారం హనుమాన్ భక్తులు అయోధ్య అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభం నేపథ్యంలో తీర్థక్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో అక్షింతలను మండలంలోని పలు గ్రామాలకు పంపించారు. భక్తులు శోభాయాత్ర నిర్వహించి ఆలయంలో అక్షింతలను భద్రపరిచారు. వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు చింతకుంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంలో అయోధ్య రాముని అక్షింతలను సోమవారం గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం నుంచి రామాలయం వరకు పల్లకిలో ఊరేగించారు. అనంతరం రామాలయంలో పండితులు నరహరిశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామ విజయ మహాయంత్రం 108 సార్లు, హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సర్పంచ్ రాంరెడ్డి, జెడ్పీటీసీ చిన్నరామయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద మండలంలో..

లక్ష్మణచాంద: మండలకేంద్రంతో పాటు, మునిపెల్లి, రాచాపూర్, పార్‌పెల్లి తదితర గ్రామాల్లో సోమవారం రాత్రి అయోధ్య అక్షింతల ఊరేగింపు నిర్వహించారు. లక్ష్మణచాంద సర్పంచ్ ముత్యంరెడ్డి, నాయకులు అడ్వాల రమేశ్, మునిపెల్లి సర్పంచ్ పద్మ, రంజిత్, గంగాధర్, అనిల్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అక్షింతలకు స్వాగతం పలకాలి

కుంటాల: అయోధ్య నుంచి మంగళవారం కుంటాలకు రానున్న రాములోరి అక్షింతలకు గ్రామస్తులు ఘనస్వాగతం పలకాలని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు కొత్త కాపు నారాయణ పేర్కొన్నారు. సోమవారం కుంటాలలో గ్రామ పెద్దలతో మాట్లాడారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో శ్రీ ఉమామహేశ్వర ఆలయం నుంచి అక్షింతలను శోభాయాత్రగా తీసుకెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ దాసరి మహేందర్, గ్రామపెద్దలు దాసరి భూలింగు, కదార్ల హరిప్రసాద్, చిప్ప సంజీవ్, ట్రస్ట్ సభ్యులు గజేందర్, గజ్జారాం తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయి జీవితం యువతకు ఆదర్శం


భైంసాలో ఎమ్మెల్యే రామారావు పటేల్ నివాళి


సోన్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు


ఖనాపూర్ జగన్నాథ్ చౌరస్తాలో..

భైంసాటౌన్: మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జీవితం యువతకు ఆదర్శమని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. పట్టణంలోని ఎస్ఎస్ కాటన్‌తోపాటు సంతోషిమాతనగర్‌లో సోమవారం వాజ్‌పేయి జయంతి నిర్వహించారు. బీజేపీ పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో సోమవారం మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి నిర్వహించారు. వారి చిత్రపటానికి నివాళులర్పించి స్థానిక ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్‌కుమార్, సురేందర్, శ్రీకాంత్‌గౌడ్, రాజారెడ్డి, సాగర్, గణేశ్, సురేశ్, మనోజ్‌కుమార్, శ్రీధర్ ఉన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూర్, పెంచికల్‌పాడ్, కుంటాల, ఓలా, లింబా(కే), అందాకూర్ గ్రామాల్లో వాజ్‌పేయ్ జయంతి నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ ఆప్క గజ్జారాంయాదవ్, మండల కన్వీనర్ నర్సయ్య, మాజీ ఎంపీపీ అరుణ రమణారావు, వైస్ఎంపీపీ మౌనిక నవీన్, సర్పంచ్‌లు చంద్రకాంత్ పటేల్, లక్ష్మణ్ పటేల్, దిగంబర్ పటేల్, ఎంపీటీసీలు కట్ట రవి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలో జాతీయ సుపరిపాలన దినోత్సవం పురస్కరించుకొని వాజ్‌పేయి జయంతి నిర్వహించారు. స్థానిక జగన్నాథ్‌రావు చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంకం మహేందర్, నల్ల రవీందర్, దాదె మల్లయ్య, తోకల బుచ్చన్న, పిట్టల భూమన్న, తిరుమలగిరి, రవి, కమలాకర్, తదితరులున్నారు.

సోన్: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం ఆ పార్టీ నాయకులు వాజ్‌పేయ్ చిత్రపటానికి నివాళులర్పించారు. రాజేశ్వర్, నర్సయ్య, హైమద్, అమృత్, గంగారెడ్డి, నరేశ్ పాల్గొన్నారు.

ముథోల్: మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో సోమవారం పోషకులతో సమావేశం నిర్వహించారు. మదన్‌మోహన్ మాలవ్య, వాజ్‌పేయి జయంతి నిర్వహించారు. వా రి చిత్రపటాలకు నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు పార్థసారథి, ఆచార్యులు తదితరులున్నారు.

పెద్దమ్మతల్లి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

సారంగపూర్: మండలంలోని కౌట్ల(బి) గ్రా మంలో పెద్దమ్మతల్లి ఆలయంలో సోమవారం నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు గ్రామస్తులు, యువజన సంఘాల నాయకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు విలాస్, చంద్రప్రకాశ్ గౌడ్, మంతెన గంగారెడ్డి, సాహెబ్‌రావ్, వీరయ్య, రాజలింగం, నవీన్, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.